# ఆశాసౌధం

బుద్ధి సువర్ణలత



ప్రేమ అనే ఈ రెండు పదాల కలయిక ఎంత మధురంగా ఉంటుందో మాటల్లో చెప్పలేము. అలాగే ప్రేమించిన మనిషిని మరువడం అనేది కల్లోమాట. అది అసలు సాధ్యం కాదు. అది జీవితాంతం వెంటాడుతుంది. అదే నా విషయంలో జరుగుతుంది. 'ప్రభు' అతనంటే నాకెందుకంత ప్రేమ. అతని విరిసే కళ్ళు, విడీవడవకుండా అల్లరిగా నవ్వే ఆ పెదాలు, ఓహ్! ఎంత బాగుంటాడు.

పైకి దువ్విన జుట్టు, గుబురు మీసాలు, నున్నగా షేవ్ చేసుకున్న గడ్డంతో— మనిషి చాలా అందంగా, ఆకర్షణీయంగా ఉంటాడు. అతని అందాన్ని ఇక నేను మాటల్లో చెప్పలేను.

అతని సహచర్యం లేకపోతే ఈ జన్మ వ్యర్థం. ప్రతి రోజూ అతనిని ఒక్కసారైనా చూడకపోతే మనస్సు ఎంతో విలవిలలాడుతుంది. అతన్ని చూస్తే చాలు అదోరకమైన ఆనందం. తృప్తి కలుగుతాయి. నేను అతని గురించి ఇలా అందంగా, ఆనందంగా కలలు కంటాను. మరి అతడు కూడా నాలాగే, నా గురించి ఆలోచిస్తాడా? ఏమో, చెప్పలేను.

అసలు ప్రభు నాకెలా తెలుసనుకుంటున్నారు? ప్రభు అసలు పేరు ప్రభాకర్. అందరూ "ప్రభు" అని పిలుస్తారు. నేను చదివే కాలేజీలోనే అతను లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. అతని దగ్గరే నేను ట్యూషన్ చదివాను. పైగా, అతను మా పెదనాన్న కొడుకు స్నేహితుడు. అప్పుడప్పుడు వాళ్ళింటికి వస్తుంటాడు. అలా కూడా పరిచయముంది.

ఇలా ఆలోచిస్తూ, నిద్రపట్టక అటు, ఇటూ పక్కమీద దొర్లుతున్నాను. ఎప్పుడో తెల్లవారు జామున కలత నిద్రలోకి జారిపోయాను.

ఉదయం ఆరు గంటలకు మెలకువ వచ్చింది. అప్పటికే ఆలస్యం అయ్యిందని

గబగబా లేచి పనిలో జొరబడ్డాను. ఇంటిపని, వంటపని అంతా చేసి కాలేజీకి తయారయ్యాను. పుస్తకాలు తీసుకుని బయటకు నడిచిన నాకు, దారిలోనే ఎదురైంది నా ప్రాణ స్నేహితురాలు రేణు.

"హాయ్" అంటూ పలకరించుకున్నాము. ఇద్దరం రోడ్డు ఎక్కి, చిన్నగా నడవసాగాము. తాను ఏదేదో మాట్లాడుతోంది. కానీ, అవి నా బుర్రలోకెక్కడం లేదు. నా మనస్సు ఎక్కడెక్కడో విహరిస్తోంది. "ఏయ్ పిచ్చి! ఏమిటి ఆలోచిస్తున్నావు. నేను చెప్పేది వింటున్నావా?" అన్న రేణు మాటలకు ఉలిక్కిపడి, "ఆ...... ఆ...... వింటున్నాను. చెప్పు" అన్నాను. 'ఏమిటి నువ్వినేది, నీ మొహం' అంటూ కసిరింది.

నేను మాట్లాడకుండా రోడ్డుపైకి చూశాను. అంతే, నా కళ్ళల్లో కోటి దీపాల కాంతి. అది చూసి రేణు కూడా అటువైపు చూసి నవ్వి, "ఓహో! అదా సంగతి. ఎందుకమ్మా అంత పరధ్యానం అనుకున్నా— ఇప్పుడర్థమయింది. కీర్తీ! ప్రభు సార్ అంటే ఎందుకమ్మా అంత పిచ్చి ప్రేమ నీకు? అతనిని చూడందే ఉండలేవు!" అన్న రేణు మాటలకు నేను చిన్నగా నవ్వి ఊరుకున్నాను.

"అదుగో దగ్గరగా వచ్చారే" గుసగుసగా అంది. 'రానివ్వు' అని నేను తలను దించేసుకున్నాను. "మాష్టారూ! ఎలా ఉన్నారు? అంటూ నవ్వుతూ పలకరించింది రేణు. "నాకేం,బాగానే ఉన్నాను. మీరే అసలు కనిపించడం లేదు. అరే, మీ ఫ్రెండేమిటి అలా సిగ్గు పడుతూ తలను దించుకుంది" అన్న మాష్టారి మాటలకు నేను తలెత్తి మరుగ్గా అతని వంక చూసాను.

అదే నవ్వు, అవే కళ్ళు. చూడలేక మొహం తిప్పేసుకున్నాను. టైమయింది సార్, తర్వాత మాట్లాడుకుందాం అంటూ ముందుకు నడిచింది రేణు. ఒకసారి మాష్టారి వంక చూసి వస్తాను వెళ్తాను అన్నట్టు. అతను కళ్ళను తమాషాగా ఎగరేశాడు. అంతే, నా మనసు ఒక్కొక్కసారి లయ తప్పినట్టయింది. గబగబా రేణు వెనుక అడుగులేశాను.

క్లాసులో కూర్చున్నానన్న మాటేగాని పాఠం మీద మనస్సు లగ్నం కాలేదు. ఎలాగో పిరియడ్ అయిందనిపించి బయటకు వచ్చాము. తర్వాత పిరియడ్ లెక్చరర్ రాలేదని తెలిసింది. రేణు వచ్చి భుజం మీద చెయ్యివేసి, "కీర్తీ! నీ మనస్సు బాగోలేనట్టుంది. మా యింటికి వెడదాం, రా"అంటూ తనింటికి తీసుకెళ్ళింది.

"సరే! ఇప్పుడు చెప్పవే, ఎందుకు నీవు ఇంతగా ఆలోచిస్తూ ఉంటున్నావు? నీ మనసులో లేని దంతా నాకు చెప్పు. ఒక స్నేహితురాలిగా నా చేతనైన సహాయం చేస్తాను" అంది. నేను "రేణూ! దానిని ఎలా మొదలు పెట్టాలో తెలియడం లేదు. నా మనసులోని వేదనను నాలో దాచుకోలేక, ఎవరికీ చెప్పుకోలేక నాలో నేను మథన పడుతున్నాను. ఒక వేళ ఎవరికైనా చెప్తే, వాళ్ళ దృష్టిలో నేను మలకనైపోతానేమోనని భయం.

రేణు! ఇప్పుడు నా మనస్సు లోని బాధను నీకు చెప్తాను.అది విని నీవు నన్ను ఒక పిచ్చిదానిగా జమకట్ట వద్దు. అది అసలు అర్థం లేని పని అనవద్దు అని ఆగాను. "పిచ్చి కీర్తీ! నేను నీకు అలా కనిపిస్తున్నానా? ఆ... చెప్పు. నీవు భయపడకుండా, నీ మనసులోని మాటను బయటపెట్టు" అని.

"ఒక స్నేహితురాలిగా నీ బాధను అర్థం చేసుకోగలను" అంది.

నేను ప్రభు మాష్టార్ని ఎలా ఇష్టపడు తోంది, నా మనసులోని ప్రేమ, ఆవేదన, బాధ అన్నిటినీ రేణు ముందు మనస్సు విప్పి, ఏమీ దాచుకోకుండా చెప్పి, నిశ్శబ్దంగా ఉండిపోయాను.

కొన్ని క్షణాలు ఎవరం మాట్లాడుకోలేదు. తర్వాత రేణు నా చేతిని, తన చేతిలోకి తీసుకొని, "నీవు ఏం బాధపడవద్దు. మీ అమ్మా, నాన్నలు నీకు సంబంధాలు చూస్తున్నారన్నావుగా, ప్రభు కూడా మీ కులమే కాబట్టి ఇక ఏ సమస్యా లేదు. అయితే నీవు ఒక పని చేయి. నీ అన్నయ్యకు నీ మనస్సులోనిదంతా చెప్పు. ఇక తర్వాత అంతా ఆ భగవంతుడి దయ. నీవు మరీ అంత ఇదిగా అయిపోకుండా, నీ మనస్సుని ప్రశాంతంగా ఉంచుకొని, బుద్ధిగా చదువుకో" అంది.

నేను తలూపి ఇంటికి బయలుదేరాను. ఈ సంగతి చిన్న అన్నయ్యతో అంతా చెప్పేస్తాను అనుకున్నాను.రాత్రి నోట్సు రాసుకుంటుండగా చిన్నా వచ్చాడు. అమ్మ అతనిని కుశల ప్రశ్నలు అడిగినా నా పెళ్ళి సంబంధాల విషయాలు ఎత్తింది. "చిన్నా! నీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే చెప్పు" అంది. అన్నయ్య కాసేపు ఆలోచించి— పిన్నీ! నా స్నేహితుడు ఒకరు ఉన్నారు అని ప్రభు సంగతి, అతని గుణగణాలను గూర్చి కూడా చెప్పాడు. ఆ మాట చెప్పగా నే రాసుకుంటున్న నేను ఠక్కున తలయెత్తి చూశాను.

"ఒకసారి మాటల సందర్భంలో ప్రభు మీద గల ప్రేమను అన్నయ్యతో చెప్పాను. అది దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు అమ్మ దగ్గర అతని మాట చెప్పాడన్న మాట. అన్నయ్యకు మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాను. తలయెత్తిన నేను, అప్పుడే అన్నయ్య కూడా నా వంక చూశాడు. నా కళ్ళలో మెరుపును గమనించి నవ్వాడు.

ఇంతలో అమ్మ అన్నయ్యకు కాఫీ తీసుకు రావడానికి లోపలికి వెళ్ళింది. అన్నయ్య నా దగ్గరకు వచ్చాడు. "కీర్తీ! నీవు మనస్ఫూర్తిగా ప్రభుని ఇష్టపడుతున్నావా?" అని ప్రశ్నించాడు.

"అన్నయ్యా! నీకు ఇదివరకే చెప్పాను గదా!" "అయితే ప్రభు అంటే నీకు బాగా ఇష్టమన్నమాట" అంటూ తమాషాగా నవ్వాడు. అంతలో అమ్మ రాగా మా మాటలకు బ్రేక్ పడింది. "చూడు చిన్నా! నీవు ఆ అబ్బాయిని ఒక స్నేహితుడిగా, మామూలుగా అడిగి, అతని అభిప్రాయం తెలుసుకో. మేము పెద్ద మనుష్యులను తర్వాత పంపుతాము" అంది

"అలాగే పిన్నీ మరి నే వెళ్తాను" అని వెళ్ళిపోయాడు.

రెండ్రోజుల తర్వాత అన్నయ్య వచ్చాడు. అప్పుడు నేను ఒక్కదాన్నే ఇంట్లో ఉన్నాను. అన్నయ్యను చూడగానే నా ప్రాణం లేచొచ్చింది. నా మదిలో ఎన్నో ఊహలు, ఆలోచనలు, నన్ను సరిగా నిలువనీయడం లేదు. అన్న య్యను కూర్చోమని, కాఫీ తెచ్చి

### ఏం చెప్పను?

"ఏమిటి... రాధా వాళ్ళాయన తాగటం మానేశాడా... నిజంగానా!" ఆనందంగా అడిగింది సరోజ.

"అవును... అయినా నువ్వు అంత సంతోష పడిపోతున్నావేమిటి... రాధా వాళ్ళాయన తాగటం మానేస్తే?" ఆశ్చర్యంగా అడిగింది అనసూయ.

"ఏం చెప్పను వదినా... ఆయన రోజు తాగి వచ్చి మా తలుపు కొడుతున్నాడు. మా వారు నన్ను అనుమానిస్తున్నారు... ప్చ్!" అసలు విషయం చెప్పింది సరోజ.

— సాయిగంగాధర్ చామర్తి
విజయవాడ.

నేనూ కూర్చున్నాను.

“కీర్తీ! నీకు బాధాకరమైన విషయమే అయినా చెప్పకతప్పదు. ప్రభుని అడిగాను కానీ, అతనికి ఇప్పుడు చేసుకునే ఉద్దేశం లేదట. పైగా అతనికి ఉద్యోగం చేసే అమ్మాయి గాని, లేదా డిగ్రీ పూర్తి చేసిన అమ్మాయి గాని కావాలన్నాడు” అని నా వంక చూశాడు.

అప్పటికే నా కళ్ళ నుంచి నీళ్ళు కారసాగాయి. శరీరమంతా చెమటతో తడిసిపోసాగింది. కాళ్ళూ, చేతులూ వణకసాగాయి. గుండె వేగంగా కొట్టుకుంటోంది. అప్పుడనిపించింది— నా కాళ్ళ క్రింద ఉన్న భూమి బద్దలై, నేను అందులో పడిపోవాలని. మాటలు రాక అలాగే ఏడుస్తూ ఉండపోయాను.

“ఏయ్ పిచ్చీ! ఎందుకు అంత బాధపడతావు. ఇతడు కాకపోతే మరొకడు వస్తాడు. ప్లీజ్, ఏడవద్దమ్మా. నాకు తెలుసు అతని మీద నీకు ఎంత ప్రేమ ఉన్నదో, నీవు అతన్ని ఎంతగా ప్రేమించావో. కానీ, అతడు నిన్ను ప్రేమించలేదుగా. కీర్తీ! ఏడ్వకు, ధైర్యంగా ఉండు” అని ఊరడించాడు.

అయినా నాకు మనశ్శాంతి ఉండటం లేదు. ఏదో ఆశ. నన్ను తప్పక చేసుకుంటాడనే నమ్మకం. గాలిలో దీపాన్ని పెడితే ఎలా టపటప కొట్టుకుంటుందో, అలాగే నా మనస్సు కూడా కొట్టుకోసాగింది. ఏ పనిమీద మనస్సు లగ్నం కావడం లేదు. కళ్ళు మూసినా, తెరచినా ప్రభు రూపమే కళ్ళ ఎదుటే కనిపిస్తుంది. అతను ఒక్క రోజు కనిపించకపోతే నా మనసంతా చిరాకు, కోపాలతో నిండిపోతుంది.

రేణు నా పరిస్థితిని గమనించి, ఒక రోజు— “కీర్తీ! నీవు మరీ ఇదిగా అవుతున్నావు. ఎవరికి ఎక్కడ రాసిపెట్టుందో. నీవు బాధ పడవద్దు” అంటూ మందలించింది. “రేణూ! మాస్టార్ని కాదని నేను మరెవర్నో పెళ్ళి చేసుకొని, వాళ్ళతో కాపురం చెయ్యలేమోనని నాకు భయంగా వుంది. అయినా నేను అతని కోసం నిరీక్షిస్తాను. నాకు ఆశగానే ఉంది” అన్నాను. రేణు మాట్లాడ లేదు.

“స్త్రీ ప్రేమ సముద్రంలా అనంతమైనది. దాని తీరాలు కంటికి కనిపించవు.” అలాగే ఉంది నా పరిస్థితి. ప్రభు మీద ప్రేమ ఎక్కువవుతున్నందే తప్ప తరగడం లేదు.

రోజులు గిర్రున తిరిగిపోయాయి. వేసవి శెలవులు ఇచ్చే రోజున, రేణు, నన్ను ప్రభు దగ్గరకు తీసుకువెళ్ళింది. అతను మమ్మల్ని చూసి, “ఇక సెలవులు ఇచ్చారుగా, రెండు నెలలు మా కంటికి కనిపించరన్నమాట” అన్నాడు. “మాకు మీరు ఎందుకు కనిపించరు. మేమే మీకు కనిపించము” ధైర్యంగా అన్నాను. “మమ్మల్ని మరీ అంతగా తీసెయ్యకు సుమా!” చిన్నగా నవ్వాను. తర్వాత అతని దగ్గర సెలవు తీసుకొని వెళ్ళిపోయాము.

నేను టైపు నేర్చుకుంటున్నాను. ప్రతి రోజూ అతను కనిపిస్తాడేమోనని మట్టూ చూస్తుండేదాన్ని. ఒక రోజు నేను టైపు నుంచి వస్తుండగా ప్రభు సైకిల్ మీద ఎదురపడ్డాడు. నేను అతని దగ్గరకు వెళ్ళి “బాగున్నారా సార్” అని పలకరించాను. “ఓ



ఆగిపోతే?

“సార్... చేయి చూసి జరగబోయేది చెబుతా సార్... ఒకసారి చూపించుకోండి” బతిమిలాడుతూ వెంట పెడ్డాడు ఓ జ్యోతిష్కుడు పాపారావు వెంట.

“నేను అసలే హార్ట్ పేషంట్‌నయ్యా... జరబోయేవి వింటే నాగుండాగిపోతుందేమో!” అని తెలివిగా తప్పించుకున్నాడు పాపారావు.

— సాయిగంగాధర్ చామర్తి, విజయవాడ.

నువ్వా! అంటూ, ఆ ... బాగానే ఉన్నాను. టైపు నుంచా?” “అవును” అని నేను నేల చూపులు చూస్తున్నాను. అతని వైపు చూడాలంటే సిగ్గనిపించింది.

ఒక నిముషం ఎవరం మాట్లాడుకోలేదు. నేను తలెత్తి అతని వంక చూసి తత్తరపడి, తల మరో వైపు తిప్పాను. కారణం, అంతసేపూ అతను నావంకే పరీక్షగా చూస్తున్నాడు. నేను ఇబ్బందిగా చూస్తూ “సారీ! ఏమిటలా చూస్తున్నారు” అని నాలుక్కరుచుకున్నాను.

“అబ్బే!ఏమీ లేదు. ఏమీ లేదు. తర్వాత మాట్లాడుకుందాంలే,” అని కంగారుగా సైకిల్ మీద స్పీడ్‌గా వెళ్ళిపోయారు. నేను ఆలోచిస్తూ నడుస్తున్నాను.ఎందుకు అలా చూశాడు. నన్ను చేసుకునే ఉద్దేశ్యమే లేని అతడు, ఏ ఉద్దేశ్యంతో అంతసేపు చూశాడు.

ఒక రోజు రేణు దగ్గరకు వెళ్ళాను. రేణు నాముందు బాంబు లాంటి వార్తను పేల్చింది. “ప్రభుకి పెళ్ళి కుదిరింద”ని, ఆ అమ్మాయి డిగ్రీ చదివిందని చెప్పింది. నా తల గిర్రున తిరిగిపోయింది. ఇక అంతే అక్కడ ఉండలేక వచ్చేశాను. ఆ రోజు నుంచి నాకు విపరీతమైన జ్వరం వచ్చింది. మూడు రోజులైనా కూడా నాకు జ్వరం తగ్గలేదు. మనోవ్యాధికి మందు లేదనుకుంటాను. నాలుగో రోజు నేనూ, అమ్మా హాస్పిటల్‌కు వెళ్ళాము. అక్కడ అమ్మకు తెలిసిన వాళ్ళ దగ్గరకు వెళ్ళింది. నేను ఒంటరిగా బల్లమీద కూర్చున్నాను.

అయితే అక్కడకు ప్రభు వచ్చాడు. అతన్ని చూసి నేను ముఖం త్రిప్పుకున్నాను. అతనే నన్ను చూసి, దగ్గరకు వచ్చి “కీర్తీ!! ఏమిటి ఇక్కడకు వచ్చావు. ఒంట్లో బాగోలేదా?” అని పలకరించాడు. పలక్కపోతే బాగోదని “జ్వరం తగిలింది” అని లోగొంతుకతో చెప్పి, “మీరేమిటి ఇక్కడకు వచ్చారు” అన్నాను. స్కూల్‌లో ఒక కుర్రాడికి దెబ్బ తగిలింది. తీసుకొచ్చాము అన్నాడు. నేను కాసేపు ఆగి “సార్! మీరు మాకు పప్పన్నం పెట్టబోతున్నారుగా” అన్నాను. అడగాలా, వద్దా అనుకుంటూనే.

అంతే, అతను ఒక్కసారి బిత్తరపోయి, ‘పప్పన్నమా! నేనా? ఎందుకు?’ అన్నాడు. ఎలా తెలియనట్లు నటిస్తున్నాడో చూడు. అతని అమాయకమైన ప్రశ్నకు నాకు ఒళ్ళు మండింది. అయినా అది బయటకు కన్పించకుండా, రాని నవ్వును బలవంతంగా పెదాల మీదకు తెచ్చుకుంటూ ‘మీకు పెళ్ళి కుదిరిందటగా’ అన్నాను. నాకు తెలియకుండా, నాకు పెళ్ళి కుదిరిందా? బాగానే ఉంది. అయినా నీకు ఎవరు చెప్పారు? అన్నాడు.

“ఏం? ఎందుకు వెళ్ళి పోట్లాడతారా?” పోట్లాడను, చెప్పు. “రేణు చెప్పింది. ‘ఓ రేణూ గారే చెప్పారా? ఆవిడ చెపితే నీవు నమ్మావా? చాలా బాగుంది’ అని నవ్వి, “చూడు కీర్తి! నాకు పెళ్ళే కుదరలేదు” అన్నాడు. “నిజంగానే” అన్నాను అప్రయత్నంగా. “నిజంగానే” అని నా కళ్ళల్లోకి చూస్తూ చెప్పాడు. ఇంతలో అమ్మ పిలవడంతో ప్రభుకి చెప్పి వెళ్ళిపోయాను.

నేను సంతోషం పట్టలేకపోతున్నాను.మనసంతా దూది పింజంలా తేలిపోతోంది. గంతులు వెయ్యాలనిపించింది. జ్వరం కూడా ఎటు పోయిందో నాకే ఆశ్చర్యం వేసింది.